RNI : APTEL / 2023 / 89152

1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు     తెలుగు దినపత్రిక

సంపుటి : 2   సంచిక : 35  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు 8  : వెల 5/-   ఒంగోలు

VOLUME : 02  ISSUE : 34 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Monday 16 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-




- 2026, అక్టోబర్ నాటికి పూర్తి
- అమరావతి పనులూ పరిగెత్తిస్తాం
- పోలవరం ప్రాజెక్టు సందర్శన అనంతరం అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు
- దయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చు
- పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి

# రెండేళ్లలో పోలవరం

*పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికి నీటి సమస్య ఉండదని తెలిపారు. చైనాలో ఉండే త్రీ జార్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం ఆ మండలాలను విలీనం చేశారని తెలిపారు.*




**పోలవరం/ ఏలూరు**

పోలవరం ప్రాజెక్ట్ ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. సోమవారం పోలవ రం ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్షిం చారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ తో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. దయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు.. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. - మిగతా3లో



## నేడే లోక్‌సభకు జమిలి ఎన్నికల బిల్లు

- బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్
- బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులు అందజేత
- డిసెంబర్ 20తో ముగియనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు
- 'ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లు'ను డిసెంబర్ 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిసిందే
- జమిలీ ఎన్నికల ఆలోచన చరిత్రాత్మకమని ప్రభుత్వం చెబుతోంది.

# నాగబాబు శాఖపై క్లారిటీ!

- చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక భేటీ..
- సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం
- మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం.
- సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ
- నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు
- పోలవరం నుంచి చంద్రబాబు రాగానే వెళ్లి కలిసిన పవన్
- సచివాలయంలో దాదాపు 40 నిమిషాల పాటు సమావేశం




**అమరావతి**

ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఇవాళ చంద్రబాబు పోలవరం పర్యటన ముగించుకుని రాగానే, ఆయనను పవన్ వెళ్లి కలిశారు. చంద్రబాబు, పవన్ మధ్య సమావేశం దాదాపు 40 నిమిషాల పాటు సాగింది. తన సోదరుడు నాగబాబుకు మంత్రి పదవిని ఇవ్వడంపై పవన్... సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపినట్టు తెలుస్తోంది. నాగబాబు ప్రమాణస్వీకారం అంశంపైనా చర్చించినట్టు సమాచారం. అంతేకాకుండా, కూటమి పార్టీల మధ్య కిందిస్థాయి నేతల వరకు సమన్వయం కోసం చేపట్టాల్సిన చర్యలపై - మిగతా3లో



## దేశంలో మురుగునీటిపై సంచలన నివేదిక

- త్వరలో పెను ముప్పు
- థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక
- వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చు
- దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్
- మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయి



## శ్రీలంకకు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్

- ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన
- రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలి
- త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలి
- రక్షణ సహకార ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేసుకోవాలి
- ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు.

# వాటిని ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నాం

- ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత
- బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నాం
- రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చినా ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబు ఆదేశాలతో అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయం
- విపత్తు నిధుల గురించి ఎన్డీయే ప్రభుత్వంలో ఏమాత్రం డోకా లేదు



**కృష్ణా**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి ప్రకృతి విపత్తులు సంభవించినా ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నట్లు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తినప్పుడు ఎన్‌డీఎమ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ద్వారా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ఆమె చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విపత్తు రిస్క్ తగ్గింపుపై మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల - మిగతా3లో

# రెండేళ్లలో పోలవరం




-మొదటిపేజీ తరువాయి

దయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, , జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400 కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41.15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో రూ. 12,157 కోట్ల సాధించామన్నారు. వాటిలో రూ. 2,345 కోట్ల కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. , అందించవచ్చున్నారు. నదులు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణా నది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. 2014 -19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేశానని, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించనున్నారు. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రు. 440 కోట్లతో పూర్తి చేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్ కి రు.350 కోట్లు అవుతుందన్నారు. దీని వలన 2400 కోట్లుఅదనంగా అవుతుందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధుల వస్తే.. రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. దయాఫ్రమ్ వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా దయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. సీఎం వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాక్రిష్నయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబు శాఖపై క్లారిటీ!

-మొదటిపేజీ తరువాయి

చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలు, మిగిలిన నామినేటెడ్ పదవులకు తుది జాబితా రూపకల్పన, ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. అంతేకాదు, సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం అంశం కూడా చంద్రబాబు, పవన్ మధ్య చర్చకు వచ్చింది. రాబోయే సహకార సంఘాల ఎన్నికల్లో కూడా ఇదే విధంగా సమన్వయంతో ముందుకెళ్లాలని తీర్మానించారు.

మంత్రిగా నాగబాబు ప్రమాణ స్వీకారం ముహూర్తంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇప్పటికే పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్‌లో బెర్తు కన్ఫార్మ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రివర్గంలోకి ఎప్పుడు తీసుకోవాలనే అంశంపై తాజాగా ఇద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యాక మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అనే అంశంపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి జనసేన తరఫున మూడో జాబితాను చంద్రబాబుకు డిప్యూటీ సీఎం అందించినట్లు తెలుస్తోంది. ఇద్దరూ అరగంటపాటు కీలక అంశాలపై చర్చించిన అనంతరం సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లిపోయారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వాటిని ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నాం

-మొదటిపేజీ తరువాయి

అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించనున్నారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని హోంమంత్రి అనిత చెప్పారు. సముద్రంలో వేటగాళ్లను అప్రమత్తం చేసే సాంకేతిక పరికరాలను గత వైసీపీ ప్రభుత్వం మూలన పడేసిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేయడం ద్వారా మత్స్యకారుల ప్రాణాలకు హాని పొంచి ఉందని అనిత చెప్పారు. రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చినా ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబు ఆదేశాలతో అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అనిత అన్నారు. విపత్తు నిధుల గురించి ఎన్డీయే ప్రభుత్వంలో ఏమాత్రం డోకా లేదని ఆమె చెప్పారు. ఎన్ఐడీఎమ్ వంటి సంస్థలు ఇస్తున్న శిక్షణను అన్ని శాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రమాద అంచనా, ముందస్తు అవగాహన, విపత్తులు సంభవించినప్పుడు స్పందనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు.

### అల్లు అర్జున్‌ను సొంతం చేసుకొనే పనిలో

# వైసీపీ వర్సెస్ మెగా ఫ్యాన్స్







**ఏలూరు :** సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్, ముందస్తు బెయిల్‌పై రిలీజ్ కావడం పెద్ద బర్నింగ్ టాపిక్ అయ్యింది. అటు తెలుగు రాష్ట్రాల్లో, ఇటు తెలుగు ప్రజలున్న ప్రతిచోటా, ఇక టాలీవుడ్‌లో అయితే ఏ రేంజిలో చర్చ జరిగిందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో 24 గంటల్లోనే బన్నీ బయటికొచ్చేశారు. దీంతో దొరికిందే ఛాన్స్ అంటూ ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడుకుంటూ ఉండగా, క్రెడిట్ కోసం మెగాభిమానులు, వైసీపీ క్యాడర్ మధ్య క్రెడిట్ ఫైట్ మొదలైంది. మెగా ఫ్యామిలీనే చేసిందని మెగాభిమానులు చెప్పుకుంటూ ఉంటే, కానే కాదని చేసిందంతా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డేనని వైసీపీ కార్యకర్తలు, అభిమానులు చెప్పుకుంటున్న పరిస్థితి. మధ్యలో అటు మెగాభిమానులకు, ఇటు వైసీపీకి గట్టిగా కౌంటర్ ఇస్తూ ఇక చాలు ఆపండ్రా బాబోయ్ బెయిల్ హైకోర్టు ఇచ్చిందన్న విషయం మరిచిపోయి కొట్టుకుంటున్నారేంటి? అంటూ కౌంటర్ ఇచ్చి పడేస్తున్నారు. దీనంతటికీ కారణం అల్లు అర్జున్ నియమించుకున్న న్యాయవాది సిర్గాపూర్ నిరంజన్ రెడ్డే. 1970 జూలై 23న నిర్మల్ జిల్లా సిర్గాపూర్‌లో విద్యాసాగర్ రెడ్డి, విజయలక్ష్మి దంపతులకు నిరంజన్ రెడ్డి జన్మించారు. హైదరాబాద్‌లో ఉన్నత విద్య పూర్తి చేసి పుణెలోని సింబయాసిస్ లా కాలేజీలో న్యాయవిద్య పూర్తి చేశారు. 1994 నుంచి సుప్రీం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2016లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆయనకు సీనియర్ న్యాయవాది హోదాను కల్పించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల తరఫున పలు కేసుల్లో స్పెషల్ సీనియర్ కౌన్సిల్‌గా పనిచేసి, రాష్ట్ర విభజన అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులయ్యారు. అలా నిరంజన్ రెడ్డి వృత్తి చేస్తూ, సినిమాలు తీయడం, వ్యాపారాలు చేయడం ఆది నుంచీ చేస్తున్నదే. 2010 నుంచే సినిమాలు తీస్తున్న ఆయన, 2022లో మ్యాట్నీ ఎంటర్‌టైన్‌మెంట్ పేరిట నిర్మాణ సంస్థను కూడా స్థాపించారు. చిన్న చిన్న సినిమాలతో పాటు పెద్ద హీరోలతోనూ తీశారు. అక్కినేని నాగార్జునతో గగనం, వైల్డ్ లాగ్, మెగాస్టార్ చిరంజీవితో ఆచార్య సినిమాలను నిర్మించారు. వీటన్నింటికీ మించి చిరు అంటే విపరీతమైన అభిమానం, మెగా ఫ్యామిలీకి సంబంధించిన లీగల్ వ్యవహారాలు కూడా చూసుకుంటున్నారు. మరోవైపు వైఎస్ ఫ్యామిలీకి అత్యంత ఆప్తుడే. వైఎస్ మరణాంతరం వైఎస్ జగన్‌కు మరింత దగ్గరకావడం అక్రమాస్తుల కేసులు మొదలుకుని ఇప్పటి వరకూ ఏమున్నా చూసుకుంటూ వస్తున్నారు. దీనికి తోడు అటు వైఎస్ ఫ్యామిలీకి, ఇటు వైసీపీకి సంబంధించి లీగల్‌గా ఏమున్నా సరే నిరంజన్ రెడ్డే చూసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నిరంజన్‌రెడ్డిని వైసీపీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా 2022 మే 17న వైఎస్ జగన్ పెద్దల సభకు పంపారు. బన్నీ అరెస్ట్ అయిన నిమిషాల వ్యవధిలోనే అల్లు అరవింద్ నుంచి మెగాస్టార్‌కు ఫోన్ కాల్ వెళ్లిందని, ఆయన నేరుగా నిరంజన్ రెడ్డిని రంగంలోకి దింపారన్నది నడుస్తున్న చర్చ. తన హీరో, పెద్ద తలకాయ చెప్పడంతో వేరే పనులేమీ పెట్టుకోకుండా బెయిల్ వ్యవహారమే నిరంజన్ చూసుకున్నారని తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం బెయిల్ వచ్చేంత వరకూ మేనల్లుడి వ్యవహారాన్ని భుజానికెత్తుకొని చిరంజీవి చూసుకున్నారంటూ మెగాభిమానులు చెప్పుకుంటున్నారు. షూటింగ్‌లో బిజిబిజీగా ఉన్న చిరు మధ్యలోనే వదిలేసి హుటాహుటిన అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. మూడు గంటలపాటు నిరంజన్ రెడ్డితో టచ్‌లోకి మినిట్ మినిట్ ఏం జరుగుతోందని చిరు తెలుసుకున్నారట. ఏం చేసైనా సరే అల్లు అర్జున్‌ను గంట కూడా జైలులో పెట్టకూడదని చిరు, అరవింద్ ఇద్దరూ న్యాయ నిపుణులు, లాయర్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సెట్ చేసుకుంటూ వచ్చారని ఈ క్రెడిట్ అంతా మెగా ఫ్యామిలీకే అని వస్తుందని మెగాభిమానులు చెప్పుకుంటన్న పరిస్థితి. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఇందులో కలుగజేసుకోవడంతో అంతా సవ్యంగా సాగిందని, నేరుగా ఆయన రాకపోయినా అన్నీ ఫోన్‌లోనే చూసుకున్నారని జనసైనికులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు మొదలుకుని పుష్ప రిలీజ్ వరకూ వైసీపీ క్యాడర్, నేతలు అల్లు అర్జున్ ఆకాశానికెత్తుతూ వస్తున్నారు. ఎంతలా అంటే రానున్న ఎన్నికల్లో వైసీపీ కండువా కప్పేసుకుంటాడనేంతలా. ఆఖరికి బన్నీ అరెస్టుపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ట్వీట్ చేయడం ఇదొక చర్చకు దారితీసింది. అనవసర విషయాల్లో కలుగజేసుకోవడం, క్రెడిట్ కొట్టేయడానికి వైసీపీ ముందుంటుందనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే తన పార్టీ ఎంపీ, తన లీగల్ వ్యవహారాలు చూసుకునే వ్యక్తి నిరంజన్ రెడ్డికి జగన్ చెప్పడం వల్లే, ఆయన రంగంలోకి దిగారన్నది వైసీపీ చెప్పుకుంటున్న మాట. నేరుగా వైఎస్ జగన్ రంగంలోకి దిగడంతోనే బెయిల్ వచ్చిందని ఈ క్రెడిట్ అంతా జగన్‌దేనని, వైసీపీకే దక్కాలని క్యాడర్ చెప్పుకుంటున్న పరిస్థితి. థ్యాంక్యూ నిరంజన్ రెడ్డి అంటూ వైసీపీ ఆయన్ను దేవుడిలాగా చూస్తున్న పరిస్థితి. అటు మెగాభిమానులు, ఇటు వైసీపీ వీరాభిమానులు ఈ విషయంపైనే సోషల్ మీడియా వేదికగా పెద్ద ఫైట్ చేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ అల్లు అర్జున్ అంటే అస్సలు పడని, కనీసం పుష్ప2ను కనీసం పట్టించుకోని మెగా ఫ్యామిలీ ఇంటికొచ్చి క్రెడిట్ కొట్టేస్తామంటే అస్సలు ఊరుకునే ప్రసక్తే లేదని వైసీపీ క్యాడర్ వాదిస్తోంది. ఇదంతా కాదు మా ఫ్యామిలీ మెంబర్ బన్నీ కావడంతో, ఇంటి, ఇండస్ట్రీ పెద్దన్నగా ఉన్న చిరంజీవి రాకతోనే ఇదంతా సాధ్యమైందని మెగాభిమానులు చెప్పుకుంటున్నారు. ఇలా ఎవరికి తోచినట్లు వాళ్లు విమర్శలు, ఆరోపణలు అంతకుమించి కౌంటర్లు ఇచ్చుకుంటూ సోషల్ మీడియాలో రచ్చ రచ్చే చేస్తున్నారు. థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌తో ప్రమేయం, ఏ మాత్రం సంబంధం లేకపోవడంతో బన్నీకి హైకోర్టు బెయిల్ ఇచ్చిందని ఫ్యాన్స్, బన్నీ ఆర్మీ అటు ఇటూ ఇద్దరికీ కౌంటర్ ఇచ్చి పడేస్తోంది. అల్లు అర్జున్ ఎంతైనా డబ్బున్నోడు గనుక జస్ట్ కొన్ని గంటల్లోనే అరెస్ట్, జైలు, బెయిల్, విడుదల అయ్యాడని సామాన్యుడి నోట వినిపిస్తున్న మాట. బన్నీ అరెస్ట్ మొదలు బయటికొచ్చేంతవరకూ జరిగినదంతా చట్టం, న్యాయం నత్తనడకన నడుస్తున్నాయనే చర్చ సైతం నడుస్తోంది

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 17.12.24 | మంగళవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# 14నుంచి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

విద్యుత్ వినియోగం పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుండి వారం రోజుల పాటు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం ఒంగోలులోని విద్యుత్ భవనం నుండి ప్రకాశం భవనం వరకూ విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లో విద్యుత్ వినియోగం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే విద్యుత్ వినియోగం పై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ర్యాలీను నిర్వహించడంతో పాటు, ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. ఏ రంగమైనా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ అవసరమన్నారు. నేడు సమాజంలో విద్యుత్ అవసరాలను దృష్టి లో వుంచుకుని విద్యుత్ ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైనా ఉందని, ప్రజలు విద్యుత్ వినియోగం పై అవగాహన చేసుకుని ఎల్ఈడి బల్బులు, స్టార్ రేటెడ్ ఉపకరణాలు వినియోగిస్తూ విద్యుత్ ను అదా చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి చర్చి సెంటర్లో మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, విద్యుత్‌శాఖ ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు సాంబశివరావు, సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగలు అరెస్టు

### రూ.15,50,000 విలువ కలిగిన సొత్తును స్వాధీనం చేసుకున్న ప్రకాశం పోలీసులు

### కేసుల్లో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

దేవాలయాల్లో చోరీలకు పాల్పడతున్న దొంగలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. పలు కేసుల్లో చోరీకి గురైన ఆభరణాలు, నగదు, విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సొత్తు విలువ రూ.15,50,000 ఉంటుందని తెలిపారు. దేవాలయాల్లో పలు దొంగతనాలు నిర్వహించిన కేసుల్లో సవర సిపన్న (రవి), సవర బొగేష్, బత్తిని శ్రీకాంత్‌లను అరెస్టు చేశామన్నారు. సొత్తును స్వీకరించిన కాకినాడ కృష్ణారావును కూడ సోమవారం అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారిని జైలుకు పంపడం జరిగిందన్నారు. ఆదివారం 23.50 గంటలకు కాకినాడ కృష్ణరావు శ్రీకాకుళం నుండి రైలులో చెన్నై కు దొంగ సొత్తుతో వెళ్తున్నాడని సమాచారం వచ్చిందన్నారు. అందిన సమాచారం మేరకు సదరు ముద్దాయిని అదుపులోకి తీసుకుని చదలవాడ కేసులో 5 కేజీలల వెండి ముద్ద, 400 గ్రాముల హారతి పళ్ళెం, 4 గ్రాముల బంగారు మంగళసూత్రము , బి నిడమానూరు కేసులో 9 కేజీల వెండి ముద్దను, వినాయక స్వామి వెండి విగ్రహం, దత్తాత్రేయ స్వామి విగ్రహములను మొత్తం 15 లక్షలు 50 వేలు విలువ కలిగిన సుమారు 15 కేజీల వెండి, 4 గ్రాముల బంగారంను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయిలు రాష్ట్రంలోని సుమారు 100 దేవాలయాల్లో దొంగతనాలు చేసి సుమారు 300 కిలోల వెండి ఆభరణాలను దొంగిలించిన వాటిని కాకినాడ కృష్ణరావుకు విక్రయించారు. కేసులో ఉత్తమ ప్రతిభ చూపిన ఒంగోలు డివిస్పీ

# ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఉపాధి పనులపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టడంతో పాటు సరాసరి వేతనం ఎక్కువగా వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి గృహ నిర్మాణాల పురోగతిపై, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, ఎంఎస్ఎంఈ కు ( సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల స్థాపన) సంబంధించిన సర్వే, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, స్కూల్ టాయిలెట్స్ ఇన్స్పెక్షన్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, హౌస్ ఇమేజ్, జియో కోఆర్డినేట్స్, ఎన్పీసీఐ లింక్, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్, తదితర అంశాలపై మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీడీ, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఎం.పి.డి.ఓ లు, ఏపిడీలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను మానిటర్ చేయాలని ఆదేశించారు. వేజ్ సీకర్స్ ని మొబిలైజ్ చేయాలని, కేటాయించిన మేరకు ఉపాధి పనుల లక్ష్యాలను చేరుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంపాండ్ నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. జిల్లాలో పేద కుటుంబాల ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చుపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో లక్ష ఇళ్ళను సామూహికంగా ప్రారంభోత్సవాలు చేపడుతున్నందున, జిల్లాలో 3,800 ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 2003 ఇళ్ళు పూర్తి చేయ్యడం జరిగిందని , మిగిలిన ఇళ్ళ నిర్మాణాలను రోజువారీ లక్ష్యాలను నిర్దేసించుకొని త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి వంద శాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు చేపట్టడంతో పాటు గ్రౌండింగ్ అయిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్, వాటర్ టెస్టింగ్, క్లోరినేషన్ పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూఎస్. అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య ఏర్పాట్ల పై పంచాయతీ రాజ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య ఏర్పాట్ల పై అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. గ్రామ, వార్డ్ సచివాలయాల సిబ్బంది ప్రతి ఒక్కరు కచ్చితంగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎం.పి.డి.ఓ లను ఆదేశించారు. ఎన్పిసిఐ మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎంఈ సర్వే త్వరగా పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో హౌసింగ్ పిడి శ్రీ శ్రీనివాస ప్రసాద్, జడ్పి సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్ఈ బాల శంకర రావు, పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస రావు, మెప్మా పిడి రవి కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుంచి మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, సంబంధింత శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి మహా పడి భజన

### అరటి చెట్లతో సర్వాంగా సుందరంగా అలంకరించిన మండపం
### అయ్యప్ప స్వామి వారిని చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుండి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఒంగోలుకు ఊరేగింపుతో తీసుకొచ్చిన శిద్దా సుధీర్ కుమార్, మన్యం ఫణి కుమార్
### శ్రీ అయ్యప్పస్వామి మహా పడి భజనలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం ఫణి కుమార్ దంపతులు
### పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్వ దీక్షా స్వాములు, భక్తులు
### అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మార్మోగిన శిద్దా నివాసం
### కర్పూర కాంతులతో విరాజిల్లిన మహా పడి భజన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

ఒంగోలు మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు నివాసంలో శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి పడి భజన కార్యక్రమం సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం ఫణికుమార్ దంపతులు ప్రత్యేకంగా అరటి చెట్లతో ఏర్పాటు చేసిన మండపంలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారికి, శివ పార్వతులకు, సుబ్రహ్మణ్య స్వామి, వినాయక స్వామి, కనక దుర్గ దేవి తల్లికి మహా గణపతి పూజ, మండపారాధన మహన్యాస పఠనం, అనంతరం అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు,అష్టోత్తర పూజలు, పుష్పాలతో అలంకరణ, స్వామి వారికి నివేదన, మంగళహారతులు, మంత్ర పుష్పం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**కర్పూర జ్యోతి కాంతులతో సన్నిధానం తలపించిన మహా పడి పూజ :**

సకల దీక్షా స్వాముల అయ్యప్ప శరణు ఘోషలతో శిద్దా రాఘవ రావు నివాసం ఆధ్యాత్మిక వాతావరణం నేలకొంది. నెలభోట్ల రామ కృష్ణ శర్మ, అల్లూరి మనోజ్ శర్మ, సుబ్రహ్మణ్యం శర్మ, రాఘవేంద్ర శర్మ పూజ క్రతువు నిర్వహించారు.గోపాల్ గురు స్వామి బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి భజన, అలంకారాలు నిర్వహించారు. (తరువాయి 4లో...)

# ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి మహా పడి భజన



**అలరించిన భక్తి పాటలు, దేవత వేష ధారణ ప్రదర్శన నృత్యాలు :**

ఒంగోలుకు చెందిన పెద్ద కృష్ణ గురు స్వామి బృందం ఆలపించిన అయ్యప్ప పాటలు అందరిని ఆకట్టు కున్నాయి, చేజర్ల భద్ర కాళీ సమేత వీర నాట్యం దేవత వేష ధారణ ప్రదర్శన, నృత్యలు భక్తి భావంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాల అన్ని గ్రామాల నుండి సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు, జిల్లాకు చెందిన గ్రానైట్, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, అగ్రికల్చరల్, మిషన్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులు, అద్దంకి మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సుశీల, సరస్వతి విద్యాసంస్థల ఛైర్మన్ ఏవి రమణారెడ్డి, దర్శి మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండవ రవి, మండవ శ్రీనివాసరావు, గుమ్మడి సాయి బాబా, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, బంగారు రెడ్డి, రావిపూడి లక్ష్మి నారాయణ, ఏఇ పిచ్చయ్య పాల్గొన్నారు.
మహా పడి భజన అనంతరం శిద్దా రాఘవరావు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసారు.

# దేవాలయాలో చోరీలకు పాల్పడుతున్న దొంగలు అరెస్టు

రాయపాటి శ్రీనివారావు, రూరల్ సిఐ ఎన్ శ్రీకాంత్‌బాబు, నాగులుప్పలపాడు ఎస్ఐ బి శ్రీకాంత్, నాగులుప్పలపాడు పోలీసు సిబ్బంది ఎస్వి కిషోర్‌బాబు, పి రాఘవులు, డి లక్ష్మి నారాయణ, డి తిరుపతిరెడ్డి, పి మణికంఠ ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి వారికి క్యాష్ రివార్డు అందజేసారు.






# 14నుంచి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు





# రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 16)**

గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పెద్దారవీడు మండలం తహసీల్దార్ శైలేంద్ర కుమార్ అన్నారు. మండలంలోని మద్దలకట్ట గ్రామ రెవెన్యూ గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలు పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ గ్రామసభల్లో వచ్చిన అర్జీలను 45 రోజుల్లో పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపి, మండల సర్వేయర్ గోపాల్ రెడ్డి, గ్రామ వీఆర్వో, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వరికి ఉరిగా మారిన రాళ్లపాడు ప్రాజెక్ట్ నిర్వహణ

**అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి కుడి కాలవ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**కుడి కాలువ ద్వారా నీరు విడుదల చేసి రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలి**

**వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 16)**

రాళ్లపాడు రైతాంగ దుస్థితి చూస్తే కడుపు తర్కపోతుందని, ప్రాజెక్టు నిండు గర్భిణిలా నీటితో నిండి ఉన్నా కూటమి ప్రభుత్వం, రాళ్లపాడు ప్రాజెక్టు నిర్వహణ అధికారుల నిర్లక్ష్యం వలన రైతాంగం వేసిన వరి నారమళ్ళు ఎండిపోతున్న దుస్థితి కనబడుతుంది వెంటనే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రాళ్లపాడు రైతాంగం చల్లిన వరి నారు ఎండిపోకుండా పైర్లు వేసుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరు అందించాలని మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో ఇప్పటికీ 20 అడుగులు నీళ్లు చేరి నిండుకుండలా ఉన్నప్పటికీ పొలాల్లోకి చుక్కనీరు రాని కారణంగా,నార్లు ఎండి పోతున్నాయి, పైర్లు వేసుకోవాలో లేదు అర్థం కాక విలవిలలాడిపోతున్నామని రైతులు ఆవేదన గత వారం రోజులుగా ప్రాజెక్ట్ కట్టపై కళ్ళకు కనపడుతుంది కూటమి ప్రభుత్వం కళ్ళుండి కబోది లాగా రైతాంగం పట్ల వ్యవహరిస్తుంది అని అన్నారు. రాళ్లపాడు రైతాంగానికి ప్రభుత్వము అజమాయిషిలేని తనం శాపంగా మారిందని, ప్రాజెక్టు నిర్వహణ అధికారులు నిర్లక్ష్యం వలన సీజన్ నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నారుమళ్ళు ఎండిపోకుండా, పైర్లు నాటుకునేదానికి తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.ప్రాజెక్టు ఆయకట్టు కింద వేల ఎకరాల సాగు జరుగుతుందని ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్వహణకు అధికారులు ప్రభుత్వం చూపుతున్న సవతి ప్రేమ సరైనది కాదు, వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేసి రైతాంగాన్ని ఆదుకోకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు. తుఫానులు కారణంగా విస్తారంగా వర్షాలు పడి ప్రాజెక్టులోకి నీరు చేరుతుంటే విరిగిపోయిన గేట్లను మరమ్మత్తులు చేసుకోకుండా, కాలువలను బాగు చేయకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నారంటే రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎటువంటి శ్రద్ధాశక్తులు లేవని అర్థమవుతుందని అన్నారు. గత వారం రోజుల నుండి గేట్లు విరిగిపోయిన కారణంగా, కుడి కాలవ నుండి నీరు పారుదల లేక, రైతులు పైర్లు వేసుకోలేక అల్లాడిపోతున్న విషయం తెలిసిందే. ఈదుస్థితికి కారణమైన అధికారులపై తగిన చర్యలకు డిమాండ్ చేస్తున్నాము. రైతాంగం పట్ల అధికారులకు పాలకవర్గాలకు చిత్తశుద్ధిలోపించింది అనేదానికి నిదర్శనం. ప్రభుత్వం వెంటనే స్పందించి, గేట్లు ఎత్తటానికి, రాష్ట్రంలోని నిపుణులను రప్పించి మరమ్మత్తుల చేయించాలి అప్పటి దాకా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి కుడి కాలువ ద్వారా నీరు అందించి నారు కయ్యలు,వరిపైర్లు ఎండిపోకుండా రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# నూతన తహశీల్దార్‌ను కలిసిన బీజేపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, డిశంబర్ 16)**

చేజర్ల నూతన తహశీల్దార్‌ను భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అల్లంపాటి నారాయణరెడ్డిలు తహశీల్దారుని శాలువా కప్పి సత్కరించారు.

# ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయదీవాస్ వేడుక





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 16)**

స్థానిక కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం విజయదీవాస్ వేడుక నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు విజయ దివాస్ గురించి వివరించామని, అలానే కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇండియన్ ఆర్మీ గురించి ప్రజెంటేషన్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి, ఏ అమృతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్వివిఎస్ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంధ్య హ్యాచరీలో కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి

**కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ కె అంకమ్మ**





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 16)**

ఉలవపాడు మండల పరిధిలోని బట్టి సోమయ్య పాలెం గ్రామంలోని సంధ్య హాచరి నందు పనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లాకు బత్తిలి గ్రామానికి చెందిన కొంపల శ్రీనివాసరావు (45) సోమవారం ఉదయం 10.10 గంటల సమయంలో సంధ్య హేచరీకి నీటి సరఫరా కోసం సముద్రం ఒడ్డున ఉన్నటువంటి మోటార్ల షెడ్డు వద్దకు మోటర్ స్విచ్ ఆన్ చేయడానికి వెళ్లి ఎంతసేపటికి శ్రీనివాసరావు తిరిగి రాకపోవడంతో , అక్కడికి వెళ్లి చూడగా శ్రీనివాసరావు కరెంట్ షాక్ తగిలి పడిపోయి ఉన్నట్లు, అంతట సదరు హ్యాచరీ సిబ్బంది శ్రీనివాసరావును ఉలవపాడు గవర్నమెంట్ ఆసుపత్రి వద్దకు తీసుకుని రాగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే శ్రీనివాసరావు కరెంట్ షాక్ తగిలి చనిపోయినట్లు నిర్ధారించినట్లు విషయం రిపోర్ట్ ఇవ్వగా రిపోర్టుపై ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# బీసి సంక్షేమ సంఘం

## గిద్దలూరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేములపాటి చెన్నయ్య



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిశంబర్ 16)**

బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వేములపాటి చెన్నయ్య ను నియమించినట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసులు,నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్‌లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ ఆదేశాల మేరకు నియమించి నియామక పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు టౌన్ అధ్యక్షులు సుండి వెంకట రమణ, మండల ప్రధాన కార్యదర్శి పడకండ్ల రమణ, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# త్రిపురాంతకంలో నలభీమ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిశంబర్ 16)**

త్రిపురాంతకం పట్టణంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఐటీ, ప్రొఫెషనల్ వింగ్ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నలభీమ ఫ్యామిలీ రెస్టారెంట్ ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సోమవారం మండల కన్వీనర్ వల్లరాజుమోట కట్ల శ్రీనివాస్‌రెడ్డి, సునీల్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీల సుస్థిరాభివృద్ధిపై శిక్షణ తరగతులు

## మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 16)**

గ్రామ పంచాయతీలు సుస్థిరాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పెద్దారవీడు మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం సూచించారు. పంచాయతీల సుస్థిరాభివృద్ధిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటా పంచాయతీలకు వచ్చే నిధుల రాబడి,సాధారణ నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ఈవో ఆర్డీ రాజ్ కుమార్ తోపాటు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మాచర్ల పట్టణ అధ్యక్షునిగా బొల్లెద్దుల మరియబాబు ఏకగ్రీవంగా ఎన్నిక



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 16)**

ఎమ్మార్పీఎస్ మాచర్ల పట్టణ అధ్యక్షునిగా బొల్లెద్దుల మరియ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా మాచర్ల మండలం ఎంఆర్పీఎస్ ఇంచార్జ్ మాచర్ల రూబేను మాదిగ తెలియజేశారు. జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన తెలియజేశారు. మాచర్ల పట్టణం లోని కూరగాయల మార్కెట్ వద్ద గల మాదిగల కమ్యూనిటీ హాల్లో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాచర్ల రూబెన్ మాదిగ, మాచర్ల డానియల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హాజరైనట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాచర్ల పట్టణంలోని అన్ని వార్డులకు చెందిన మాదిగ నాయకులు, యువకులు, పెద్దలు, మహిళలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాచర్ల రూబెన్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ తో ఉద్యోగ ఉపాధి రంగాలను దృష్టిలో ఉంచుకొని మాదిగలకి రాష్ట్ర ప్రభుత్వం త్వరగా న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి మాదిగలంతా అండగా ఉంటూ మాదిగల కలను నెరవేర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దానిలో భాగంగానే 16.12.2024 అనగా సోమవారం బొల్లెద్దుల మరియ బాబును పట్టణ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మాచర్ల దానియేలు మాదిగ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించినప్పటి నుంచి ఉద్యమంలో పనిచేస్తున్నానని ఎన్నో మాదిగల సమస్యలపై పోరాడిన ఉద్యమ చరిత్ర మాదిగలకు ఉందని, వర్గీకరణ ఒక్కటే మాదిగల జీవితాలను వెలుగులతో నింపగలదని మాదిగ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తొందరగా వర్గీకరణ అంశాన్ని పరిష్కరిస్తూ మాదిగల అభివృద్ధి కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని మందకృష్ణ మాదిగ కి మాదిగలు ఎప్పుడు అండగా ఉంటారని, ఆయన అడుగుజాడల్లో ఆయన ఉద్యమదారుల్లో మాదిగలంతా సమైక్యంగా ఉద్యమిస్తారని దానిలో భాగంగానే బొల్లెద్దుల మరియ బాబును అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందని, అధ్యక్షునికి అన్ని వార్డుల్లోని మాదిగ పెద్దలు, మాదిగ యువకులు, మాదిగ మహిళలు, మాదిగ ఉద్యోగులు అండగా ఉండాలని కోరుతున్నట్లుగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు జరుగుమల్ల రాజారావు మాదిగ అధ్యక్షత వహించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బుల్లెద్దుల మరియ బాబు మాట్లాడుతూ ఈ ఎన్నికకు ఏకగ్రీవ తీర్మానానికి వచ్చిన మాదిగ పెద్దలకు, మహిళలకు, యువకులకు కృతజ్ఞతతో ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాక తనపై ఉన్న బాధ్యతను మాదిగ జాతి అభివృద్ధి కోసం నిరంతరం కృషితో పనిచేస్తానని, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని, తనపై పెట్టిన బాధ్యతను ఎన్నటికీ మరువలేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుల్లెద్దుల శివ, చాట్ల స్వామి దాస్, మాచర్ల పవన్, మాచర్ల హరీష్ , తీగల కోటి, తీగల శ్రీను, మాచర్ల ప్రశాంతి, బుల్లెద్దుల సందీప్, కొమ్ము సుధాకర్, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు సబ్సిడీ రుణాలు బడ్జెట్ ఇవ్వాలి

## కూటమి ప్రభుత్వానికి నీలం నాగేంద్రం డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, డిశంబర్ 16)**

బీసీలకు 1878 కోట్లు ఇచ్చినట్లే చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు సబ్సిడీ రుణాలు బడ్జెట్ కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. సోమవారం కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద నీలం నాగేంద్ర విలేఖర్లతో ఎస్సీ, ఎస్టీ మైనార్టీల బడ్జెట్ కేటయింపులు పై మాట్లాడారు. బీసీలకు కూటమి ప్రభుత్వం ఒక కోటి 30 లక్షల మందికి సబ్సిడీ రుణాల కొరకు1878 కోట్లు విడుదల చేయడం పై ఆమోదం నీలం నాగేంద్రం హర్షం వ్యక్తం చేశారు. అలాగే డిసెంబర్ నుండి మార్చి లోపల ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు కూడా సబ్సిడీ రుణాలు విడుదల చేయాలి అన్నారు నా ఎస్సీలు నా ఎస్టీలు నాబీసీలు అంటూ జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు రూపాయి రుణం కూడా ఇవ్వలేదు అన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం బ్యాంకులతో సంబంధం లేకుండా ఆర్థిక అభివృద్ధికి చేయూతనిచ్చే %అంఎటఎ చీర్‌టఎ%, మరియు సఫాయి కర్మ చారి సంక్షేమానికి వచ్చే %చీంఎటఎ% లక్షల కోట్ల రూపాయి కూడా రాష్ట్రానికి తేలేదు అన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిరించిన జగన్ ఎస్సీ కార్పొరేషన్ మాత్రం మాల మాదిగ రెల్లి కార్పొరేషన్‌గా చీల్చారన్నారు. ఈ మూడు కార్పొరేషన్లకు చైర్మన్లు డైరెక్టర్లు జీతాలు విడుదల చేసి భజన చేయించుకున్న జగన్ మాల మాదిగ రెల్లిల కు మాత్రం ఒక రూపాయి సబ్సిడీలను కూడా ఇవ్వలేదన్నారు. ఈ ఐదేళ్లలో జగన్ పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీలు ఆర్థిక అణిచివేత అనుభవించారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు ఎస్సీ ఎస్టీలకు 50 సంవత్సరాలకు వృద్ధాప్య పెన్షన్ కోటను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు.అలాగే జగన్ పాలనలో ఐదు సంవత్సరాలు ఆర్థిక సామాజిక అంచివేతకు గురైన ఎస్సీ,ఎస్టీ మైనార్టీల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు కూడా ఇంటి పన్ను కట్టకపోతే నెల నెల వడ్డీ ఆటోమేటిక్ గా పెంచుతున్న ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ప్రతి ఏటా బడ్జెట్లో కేటాయించాల్సిన ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సబ్సిడీ రుణాలకు బడ్జెట్ మాత్రం కేటాయించట్లేదు అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీల కరెంటు బిల్లు కట్టకపోతే కనెక్షన్లు కట్ చేస్తు భారీ ఫైన్లు విధిస్తున్న ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి నిధులు ఖర్చు చేయట్లేదు అన్నారు. సంక్షేమము అంటే వృద్ధాప్య వితంతు పెన్షన్లు పెంచడమే కాదని చంద్రబాబు ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా ఇచ్చే ఆర్థిక అభివృద్ధి పథకాలను తీసుకురావాలన్నారు. చంద్రబాబు మానస పుత్రిక అమరావతి వేల లక్షల కోట్లు అప్పు తెస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు కూడా సబ్సిడీ రుణాల కొరకు బడ్జెట్ కేటాయించాలని దళిత నేత నీల నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, దేవరపల్లి గోపి, కసుకుర్తి ప్రసాద్, రాంబాబు, అంకరాజు, కంకణాల గోపి, తదితరులు ఉన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శశికీర్తికి ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, డిశంబర్ 16)**

ఇంస్టాగ్రామ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు, మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ముమ్మిడి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఎన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరు, ఆర్కే బాబు, లీలా, నాగమణి, ప్రకాష్, జూనియర్ నాగార్జున తోట రాఘవ, బాలకృష్ణ అన్వర్ హుస్సేన్, ఇంస్టాగ్రామ్ స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.



# 22న బాలికల వసతి గృహ భూమి పూజ

## భూమి పూజ కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)**

ప్రకాశం జిల్లా కాకతీయ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన ఒంగోలులోని కొత్త మామిడిపాలెం రోడ్డులో బాలికల వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు దంపతులచే నిర్వహిస్తున్నట్లు కాకతీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు పేర్కొన్నారు. ఒంగోలులోని హెూటల్ ఆస్టోనా నందు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో 2007 వ సంవత్సరం నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టా మన్నారు. కేవలం కమ్మ కులానికే కాకుండా అన్ని వర్గాలలోని పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేశామన్నారు. అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అందులో భాగంగా ఒంగోలులో బాలికలకు వసతిగృహం నిర్మిస్తున్నామన్నారు. రూ. 7 కోట్ల ప్రాజెక్టు అంచనా తో ఐదు ఫ్లోర్లలో వసతి గృహాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ వసతి గృహంలో దాదాపు 350 మందికి పైగా బాలికలు లబ్ధి పొందవచ్చు అన్నారు.కమ్మ కులానికి చెందిన పేద, మెరిట్ విద్యార్థినులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. భూమి పూజ కార్యక్రమం సందర్భంగా భారతీయం సత్యవాణి ఆధ్వర్యంలో సామూహిక అన్నమయ్య కీర్తనల గళార్చన ఉంటుందన్నారు. అనంతరం నిర్వహించే సభకు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, దుబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, ఇంటూరి నాగేశ్వరరావు, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆలూరి బాల వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, ఏపీ కాకతీయ సేవా సమాఖ్య అధ్యక్షులు వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్, ఏపీ మారిటోరియం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, ఏపీ ఈరోజు సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, ఏపీ సృజనాత్మక ,సాంస్కృతిక కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్విని తదితరులు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా బ్రోచర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలోప్రకాశం జిల్లా కాకతీయ సేవా సమాఖ్య గౌరవాధ్యక్షులు గనిపనేని అంజయ్య, సమాఖ్య కోశాధికారి మండవ శేషగిరిరావు, ఉపాధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు,సభ్యులు ముప్పవరపు వెంకట్రావు,నిడమానూరి హనుమంతరావు, కంచర్ల సుబ్బారావు, చిగురుపాటి. శేషగిరిరావు,కూచిపూడి వెంకటేశ్వర్లు, రామయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతల పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16) దేశంలో కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ సంస్థలు, రైల్వేలు, ఇతర సంస్థల సహకారంతో చేపట్టిన సామాజిక భాధ్యతలు, ప్రస్తుత స్థితి, నిధులు, ఎదుర్కొన్న సవాళ్లు, నివారణ చర్యలు, కార్యాచరణ ప్రణాళికలు,నెరవేర్చని వాటిపై చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, సాంకేతిక సమాచార శాఖ మంత్రి, అశ్విని వైశ్నవ్ సమాధానమిస్తూ కంపెనీల చట్టం 2013 ప్రకారం, నిఖర విలువ రూ.500 కోట్లు ఆపై గాని లేక వ్యాపారం మొత్తం రూ.1,000 కోట్లు ఆపై గాని లేక నిఖర లాభం రూ. 5 కోట్లు ఆపై గాని వున్న కంపెనీలన్నియు వాటి సరాసరి నిఖర లాభంలో కనీసం 2 శాతం ప్రతి సంవత్సరం సామాజిక సంక్షేమ ప్రాజెక్టులకు ఖర్చుచేయవలసి ఉంటుందని తెలిపారు. దేశంలో గత 5 సంవత్సరాలలో సామాజిక సంక్షేమం క్రింద ఆరోగ్యం మరియు పుష్టికర ఆహారానికి సంబందించిన వాటికి 60 శాతం ఖర్చు చేయబడగా, 40 శాతం ఇతర కార్యకలాపాలకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక సంక్షేమ నిధులలో స్థానిక ప్రాంతాల కార్యకలాపాలకు, ఆకాంక్ష జిల్లాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడిందని తెలిపారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రైల్వేలు, అనుబంధ సంస్థలు కార్పొరేట్ సామాజిక భాధ్యతల నియమాలను, మార్గదర్శకాలను పాటిస్తున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన ఆటోలతో భారీ ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 16) జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు మార్కాపురం పట్టణంలోని స్థానిక కంభం సెంటర్ నుండి 250 ఆటో లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ డివిజన్ పోలీస్ అధికారి యు. నాగరాజు హాజరయ్యారు. అనంతరం ర్యాలీని ప్రారంభించి మార్కాపురం పట్టణంలోని ప్రధాన రహదారి గుండా దోర్నాల బస్టాండ్ మీదుగా సెవెన్ హిల్స్ వరకు ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొందరు కేటుగాళ్లు ఫేక్ వెబ్సైట్లను, లింకులను ఓపెన్ చేసి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈమధ్య కాలంలో డివిజన్ పరిధిలోని ప్రతి కళాశాల, ప్రతి స్కూల్ లో కూడా ఈ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సైబర్ నేరాలు అనేవి విస్తృతంగా పెరిగాయని వీటి పట్ల అవగాహన అవసరమని తెలుపుతూ, డీఎస్పీ కొన్ని సూచనలు చేశారు. మీకు ప్రధానమంత్రి బీమా యోజన కింద లబ్ధి చేకూరిందని,మీ పేరు మీద లోన్ వచ్చిందని, మీ ఆధార్ అప్డేట్ చేయాలని, మీ అకౌంట్ కు పాస్వర్డ్ ఇవ్వాలని, డిజిటల్ పోలీసులమని పోలీస్ యూనిఫాంలో ఫోటోలు పంపించి మీ మీద కేసు నమోదు అయిందని బెదిరించి మీ దగ్గర నుండి డబ్బులు తీసుకునే ప్రయత్నం చేస్తారు. మీ ఫోన్ నెంబర్ హ్యాక్ చేసి సమాచారాన్ని తీసుకొని మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తారని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురవుతే మీ దగ్గరలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదుబాబు, డాక్టర్ రాజ మోహన్‌రావు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు అందే నాసరయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# జార్జి ఇంజనీరింగ్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి కొళమల డేనియల్ కి డాక్టరేట్ అవార్డు






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 16) స్థానిక శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాల "భౌతిక శాస్త్ర విభాగాధిపతి కొళమల డేనియల్‌కి, ఆచార్య-నాగార్జున విశ్వ విద్యాలయం, భౌతిక శాస్త్రంని భాగంలో, ప్రొఫెసర్ సంధ్యా కోల్ పర్యవేక్షణలో " సశ్చరల్ మార్పు లాజిక్టర్ అండ్ ల్యుమిని సెన్స్ స్టడీస్ ఆఫ్ మెగ్నిషియం జింక్ ఫాస్పేట్ నానో పౌడర్ డోస్ట్ వితా ప్రసోడిమియం, సమేరియం, యూరోపియం అండ్ టెర్బియం అయాన్స్ ఫర్ ఆప్టికల్ డివైసెస్" అనే అంశంపై పరిశోభనా గ్రంథం సమర్పించి నందుకు గాను ఈ డాక్టరేట్ అవార్డు లభించినవిని, వీరి పరిశోదనా అంశంలో భాగంగా ఇటీవల ఎస్ ఆర్ ఎమ్ విశ్వవిద్యాలయం, గుంటూరు నందు జరిగిన ఫస్ట్ రీసెర్చ్ స్కాలర్ సమిట్‌లో ది బెస్ట్ పేపర్ ప్రజంటేషన్ నీకు గోల్డ్ మెడల్ అవార్డుతో పాటు రూ.5,000 నగదు బహుమతి కూడా లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా డాక్టరేట్ పొందిన కొదమల డేనియల్‌ని, కళాశాల టెక్నికల్ అడ్వైజర్, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, అడ్వైజర్ సతీష్, సెక్రెటరీ విశాల్, డీన్ ఆఫ్ అకడమిక్స్ యం మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు దేవలూటి శంకర్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 16) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు వారి పై చదువులకు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచిగా రాణించడానికి తోడ్పాటునందిస్తాయని శంకర్ చెప్పారు. కులమతాలకతీతంగా ఇస్తున్న ఈ పింఛన్లు వారి ఉన్నతికి సహకరిస్తాయని ఆయన చెప్పారు.

# బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యం

## జిల్లా ఎస్పీ దామోదర్

## పోలీసు గ్రీవెన్స్‌కు 73 ఫిర్యాదులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16) ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ,పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి లిఖితపూర్వక అర్జీలతో వారి సమస్యల గురించి ధైర్యంగా జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై పోలీస్ ఉన్నతాధికారులు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి 73 ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లం ఊటను ధ్వంసం చేసిన ఎస్ఐ పి అనిల్ కుమార్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 16) మండలంలోని కలనూతల గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారు చేస్తున్నారన్న విశ్వసినీయ సమాచారం మేరకు పెద్దారవీడు ఎస్ఐ అనీల్‌కుమార్ తన సిబ్బంది, ఎస్బి ఏ ఎస్ఐ మాల్యాద్రితో కలిసి కలనూతల గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయికి ఉపయోగించే సుమారు 600 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేశారు. గతంలో కూడా రెండుసార్లు 800 లీటర్ల నాటు సారాయి ఊటను ధ్వంసం చేశారు. ఇప్పటివరకు మొత్తంగా 1400 లీటర్లు నాటు సారాయి కోటను ధ్వంసం చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలను పూర్తిగా నిర్మూలిస్తామని, ఇంకా ఎక్కువగా నిఘా పెట్టి, తయారీదారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో అంగరంగ వైభోగంగా ధనుర్మాస వ్రత వేడుకలు

## విశేష పూజలు నిర్వహించి ధనుర్మాస వ్రత వేడుకలకు అంకురార్పణ చేసిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మీ పద్మావతి, శిద్దా పాండురంగారావు దంపతులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16) ప్రాతఃకాలంలో గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి తిరుప్పావై పారాయణం, గోపూజ వైభవంగా నిర్వహించారు.నయన మనోహరంగా స్వామి అలంకరణ స్వామి వారి దర్శనం చేసుకున్నారు భక్తులు. ప్రాతఃకాలంలో స్వామి వారికి తిరుప్పళాండు, తిరుప్పల్లెలుచి, తురుప్పావై పారాయణము, ప్రధమ ఆరాధన, అర్చన, నైవేద్యం, హారతి, శాత్తు మొర్రై, మొదటి పాశురం సమర్పణ భక్తులచే సామూహిక విష్ణు సహస్ర పారాయణము ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు 108 వెండి గంగాళాలు లక్ష్మి పద్మావతి, శిద్దా పాండురంగరావు దంపతులు అందచేశారు. ధనుర్మాసం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మి పద్మావతి, శిద్దా పాండురంగా రావు దంపతులు ఆలయంలో వేంచేసి ఉన్న మూల విరాట్టులకు విశేష పూజాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు వెంకట హరి వెంకట కుమారాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





# సిసి రోడ్లకు శంకుస్థాపన



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిశంబర్ 16) మండలంలోని గొట్లగట్టు గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గొట్లగట్టు ప్రాంత అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం పలు సిసి రోడ్లకు గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ట్రినిటీ హై స్కూల్‌కు స్కూల్ ఎక్సలేన్స్ అవార్డ్స్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు దేశవ్యాప్తంగా ఉన్న స్కూల్స్ లో అత్యుత్తమ విద్యనందిస్తూ విద్యార్థుల సమగ్ర ప్రగతికి కృషిచేస్తూన్న అత్యుత్తమ స్కూలుకు అందించే ప్రతిష్టాత్మక స్కూల్ ఎక్సలెన్స్ అవార్డును ఈ సంవత్సరం హైదరాబాద్ హైటెక్ సిటీ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ వరించింది. ఈ అవార్డుని హైదరాబాద్ హైటెక్ సిటీ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ట్రినిటీ హైస్కూల్ కు సంబంధించిన అకాడమిక్ అడ్వైజర్ ఎక్స్ న్యావి పర్సన్ మదన్ కుమార్ అందుకున్నారు. ఈ అవార్డు తీసుకున్న అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కొపోలు సురేష్ మాట్లాడుతూ ట్రినిటీ హైస్కూల్‌కు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు రావడం గర్వ కారణమని, అలాగే ఈ అవార్డు సాధించుటకు నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కొనియాడారు.

## డిఆర్వో ఓబులేసును కలిసిన శాసనాల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

ప్రకాశం జిల్లా రెవిన్యూ అధికారి బంగి ఓబులేసును సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు, జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని డిఆర్వో ఓబులేసును శాసనాల వీరబ్రహ్మం కోరారు.

## ఏబీహెచ్ఏ, ఏబీపీఎంజేఏవై పథకాల మధ్య ఉన్న వ్యత్యాసంపై అవగాహన కల్పించాలి

**బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 16)

అభా అంటే (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) ఇది రోగి యొక్క సమాచారాన్ని డిజిటల్‌గా కంప్యూటర్లో భద్రపరిచే దానికోసం ఉపయోగపడుతుందని, ఈ పథకానికి భారతీయ పౌరుడైతే అర్హులని బిజెపి జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ సోమవారం అన్నారు.ఏబీపీఎంజేఏవై అంటే ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన అని, కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు సంవత్సరానికి ప్రతి వ్యక్తికి ఉచిత 5 లక్షల ఆరోగ్య బీమా అందిస్తుందని, దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు , 70 సంవత్సరాలు వయసు దాటిన వారికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకాల ఎద్ మధ్య ఉన్న వ్యత్యాసం ప్రజలలో అవగాహన లేకపోవడం వల్ల ఇంటర్నెట్, మీసేవ, సీఎస్సీ కేంద్రాలలో కొంతమంది అభ కార్డు ఇచ్చి ఇదే ఆయుష్మాన్ భారత్ కార్డ్ అనీ దీనికి ఐదు లక్షలు ఉచితంగా ఇస్తారని అని ప్రజలను మోసం చేసి డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా అభ కార్డు తీసుకుని వెళ్లి ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఆసుపత్రిలకు వెళ్తే ఈ కార్డు చెల్లదు అన్న తర్వాత ప్రజలు తిరిగి వస్తున్నారనీ, ఇలా మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ పథకాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు అర్థమయ్యేటట్లు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మారం కృష్ణ, రాఘవులు, నారాయణ, ఓబిసి మోర్చా కార్యదర్శి రమేష్, నీలగిరి సంఘం మండల కార్యదర్శి రాహుల్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## భయం గుప్పెట్లో నెల్లూరు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 16)

పెంగల్ తుఫాను ప్రభావంతో గతంలో కురిసిన భారీ వర్షాలకు నెల్లూరు జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడ్డారు. మళ్లీ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో నెల్లూరు జిల్లాలో నేటి నుండి భారీ వర్షాలు కురిచే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. బుధ,గురువారాల్లో సముద్రం అలజడిగా మారుతుందని మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని జిల్లా కలెక్టర్ సోమవారం హెచ్చరించారు. దీంతో తిరిగి వర్షాలు మళ్లీ రావడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానాల ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారిచే తిరుప్పావై ప్రవచనం ప్రారంభం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

గోదాదేవి రచించిన పాశురాలు సమస్త వేదసారమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఒంగోలులోని గాంధీరోడ్డులో గల గీతామందిరంలో తిరుప్పావై ప్రచవనాలు ప్రారంభించారు. టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసాకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ గోదాదేవి ఆవిర్భావం, శ్రీకృష్ణుడిని పొందేందుకు ఆండాళ్ గోష్టి ఆచరించిన తిరుప్పావై వ్రతం, పాశురాల ప్రాశస్త్యాన్ని వివరించారు. మొట్టమొదటి పాశురంలోని అంతరార్థాలను తన ఉపన్యాసం ద్వారా తెలిపారు. తిరుప్పావై పాశురాల పారాయణం, ప్రవచనం వినడం వలన అనన్య శేషత్వం, అనన్య భోగత్వం, అనన్య శరణత్వం లభిస్థాయని అన్నారు. సోమవారం ప్రారంభమైన ప్రవచనం నుంచి జనవరి 13వ తేదీ వరకు 30 రోజులపాటు ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి ఉంటుందని తెలిపారు. ముందుగా ఉపన్యాసులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుని గీతామందిరం భక్త బృంద సభ్యులు కృష్ణ, సురేఖ, మువ్వల సుబ్బారావు, విజయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, అనిత, రాధ, సీత, శ్రీదేవి, చల్లా నాగేశ్వరమ్మ తదితరులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని కలిసిన ఎన్ఏఆర్ఏ నాయకులు**



(షణ్ముఖ వెలుగు, , డిశంబర్ 16)

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక జర్నలిస్టు అసోసియేషన్, అతి తక్కువ కాలంలో భారత దేశంలోనే ఎక్కువ సభ్యులను కలిగిన అసోసియేషన్ గా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ గుర్తింపు పొందింది. జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్నో రకాల పోరాటాలు చేసినా కూడా జర్నలిస్టుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతో జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది. జర్నలిస్టుల సంక్షేమానికి జర్నలిస్టుల కార్పొరేషన్ను ఏర్పాటు, జర్నలిస్టుల రక్షణ కొరకు కఠిన చట్టాలు చేస్తేనే ఫలితం ఉంటుందన్న ఉద్దేశంతో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరంతరం పోరాటానికి సిద్ధమయింది. ఈ నేపథ్యంలోనే జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నేషనల్ ప్రెసిడెంట్ సురేంద్ర బాబు ఆదేశాల మేరకు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్ఏఆర్ఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మక్కెన సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని కలసి జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేయాలని వినతి పత్రాన్ని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ని కలసిన వారిలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మక్కెన సురేంద్ర బాబు, స్టేట్ సెక్రటరీ ఖాదర్ వలి షేక్, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. జయప్రకాశ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు పి. కోటిశ్వరరావు, పి. వెంకటేశ్వర్లు, వేణు, రాకేష్ ఉన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యుత్ వీధి లైట్లు ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 16)

ఒంగోలు భాగ్యనగర్‌లోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , ఎస్సీ, ఎస్టీ హాస్టల్ పరిసర ప్రాంతంలో కొత్తగా విద్యుత్ స్తంభాలు, కేబుల్ లైన్లు ,వీధి దీపాలకు ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ,ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ సహకారంతో విజయవంతమైంది. ప్రధానంగా ఈ కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ముఖ్య పాత్ర పోషించగా, నగర మేయర్ గంగాడ సుజాత , మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఈ కట్ట వెంకటేశ్వర్లు,డీఈ హరిబాబు, ఏఈ వెంకటేశ్వర్లు తమ సమర్పణతో ఈ పనిని సాఫల్యం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. కళ్యాణి ఈ కార్యక్రమంలో సహకరించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లైబ్రేరియన్ మన్నె శ్రీనివాసులు,సురేష్ కుమార్, భరత్, ఆలీ, ఇతర సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త వీధి దీపాలు హాస్టల్‌లో ఉంటున్న సుమారు 550 మంది విద్యార్థినులకు రాత్రిళ్లు ప్రయాణ సౌలభ్యం కల్పించడమే కాకుండా, కళాశాల భవనాల భద్రతను మెరుగుపరచాయి. ఈ కార్యక్రమం విద్యార్థులు, సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని, అందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, డిశంబర్ 16)

దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు దొరవారి సత్రం తహశీల్దార్ సోమవారం మండలంలోని కల్లూరు గ్రామంలోని కల్లూరు కండ్రిగ రెవిన్యూ సూరగుంట తాగేలి రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శైల కుమారి మాట్లాడారు. గ్రామంలోని ప్రజలకు చెందిన రెవెన్యూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో పరిష్కార దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలురెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.సర్వే, అడంగల్, 1-బి రికార్డు,కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం,మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను మండల ప్రజల సద్వినియోగం చేసుకొని తమ భూములకు సంబంధించి పూర్తి హక్కులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖ అధికారులు సర్పంచ్ ఇట్టగుంట పురుషోత్తం మాజీ జడ్పిటిసి ఇట్టగుంట రత్నయ్య పాల్గొన్నారు.



## మాచర్ల పట్టణంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 16)

మాచర్ల నియోజకవర్గంలో సెమీ క్రిస్మస్ 2024 కార్యక్రమాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో , నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆశీస్సులతో నిర్వహించటం జరిగిందని సాతులూరి కుమార్, పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు,ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తెలిపారు. క్రైస్తవులను గౌరవించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కి క్రైస్తవ సమాజం తరఫున, ఎస్సీ సెల్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన దైవజనులకు, ముఖ్యంగా నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ సోదరులతో పాటు వివిధ వర్గాల ప్రజలు కూడా వచ్చి జయప్రదం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు మనస్ఫూర్తిగా తెలిపారు.

# ఏపీ టిడ్కో హౌసెస్ అందమైన టౌన్షిప్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



- ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్
- టిడ్కో హౌసెస్ లబ్ధిదారులందరూ ఇళ్లలో చేరితే సమస్యలు సులువుగా పరిష్కారమవుతాయి
- అక్క చెరువుపాడు, నెల్లూరు రూరల్, జనసేన నాయకుల టిడ్కో సందర్శన

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 16)**

పేదవారి అందమైన టౌన్షిప్‌గా ఏపీ టిడ్కో హౌసెస్ ను తీర్చి దిద్దటమే ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ లక్ష్యమని వక్తలు వ్యాఖ్యానించారు. ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సిటీ రూరల్ పరిధిలో 15,000 మంది జనసైనికులు స్వచ్ఛందంగా గస్తీ కాస్తారు అని అజయ్ గతంలో చెప్పి ఉన్నారని కిషోర్ గునుకుల అన్నారు. టిడ్కో హౌసెస్ లో తాగునీరు,కరెంటు సప్లై, ఆగతాయి ఆగడాలు మరే సమస్య అయినా ఒక్క కాల్ చేయండి మేమంతా తోడుగా ఉన్నామని నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ బాధ్యత తీసుకున్నప్పటి నుంచి ప్రతి టిడ్కో ఇళ్ళను స్వయంగా సందర్శించి పేదవారు అక్కడికి రాకపోవడానికి గల కారణాలను కనుక్కొని ఫండ్స్ రిలీజ్ చేపించి మిగిలిన పనులు పూర్తి చేసి అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్న సంగతి అందరికీ తెలిసిందే, ఈ వారం విజిట్లో అక్కచెరువు పాడు సందర్శన ఉండగా అనివార్య కారణాల వల్ల నెక్స్ట్ విజిట్ కి వాయిదా పడింది. అక్కచెరువుపాడు సమస్యలను పై అక్కడ స్థానికంగా ఉన్న గృహస్తులు మీటింగ్ నందు కాల్ చేసి జనసేన పార్టీ అజయ్‌కి కాల్ చేసి సమస్యలు చెప్పడంతో, జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గురుకుల కిషోర్, కృష్ణారెడ్డి సుందరం రెడ్డి తదితరులు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి నాయకులు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ పేదవారు నివాసయోగ్యమైన మౌలిక వసతులు కల్పించి డిట్కో హౌసెస్‌ను అందమైన టౌన్షిప్‌గా తయారు చేయబోతున్నారు. అన్ని సదుపాయాలతో పేదలకు ఉచిత గృహాలు ఇవ్వాటం కూటమి ప్రభుత్వ లక్ష్యం.గడచిన ఐదు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ నిర్మించిన టిడ్కో హౌసెస్ లో ఇవ్వడానికి కూడా మనసు రాని వైసీపీ ప్రభుత్వం వీటిని అసాంఘిక కార్యక్రమాలకు నెలువుగా చేసింది. వెంకటేశ్వరపురం టిడ్కో హౌసెస్ ను పరిశీలించిన అజయ్ ఆకతాయిల ఆగడాలపై ఉక్కు పాదం మోపారు. అసాంఘిక కార్యక్రమాలు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకి, జనసైనికులకి తెలియజేయవలసిందిగా తెలిపారు. వేములపాటి అజయ్ సూచించినట్లుగా ప్రతి గృహస్తులు ఒక కమిటీ లాగా ఫామ్ అయి అపార్ట్మెంట్లో వలె అందరూ కలిసి కొందర్ని ఎన్నుకొని వాటి నిర్వహణ గురించి చూసుకోవాలి ఎవరికి ప్రాబ్లం ఉన్నా కమిటీకి తెలియజేస్తే కమిటీ అధికారులతో సంప్రదించి మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంది.కూటమి నాయకులు ఇక్కడ ఉన్న అధికారులు కలెక్టరు , ఎస్పీ మిగిలిన అధికార యంత్రాంగం అంతా కూడా పేదలకు సకలవసతులతో పేదలకు ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారు స్వచ్ఛందంగా ఇళ్లలో చేరాలని కోరారు. రెండు వారాల్లో నెల్లూరుకి విచ్చేస్తున్న వేములపాటి అజయ్ ఈసారి తప్పక హౌసెస్ కి వస్తున్నారు. ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వాళ్ళందరూ ఈ టిట్కో హౌసెస్ ను ఆకుపై చేస్తే సమస్య సత్వరమే నివారణమవుతాయి. దాదాపుగా 3000 పైచిలుకు ఉన్న టిట్కో హౌసెస్ లో 50 కుటుంబాలు కూడా లేకపోవడం తో సమన్వయ లోపం ఏర్పడుతుంది,ఎవరికైతే ఉచితంగా ఇల్లు ఇచ్చి ఉన్నారో వారు సత్వరమే చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూను మల్లికార్జున యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, రెండు వర్గాలుగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, కరీం, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త షరీఫ్ మృతికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి నివాళి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 16)**

48వ డివిజన్ వైసీపీ కార్యకర్త షరీఫ్ మృతి చెందడంతో సోమవారం ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భరోసా కల్పించారు. ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్, హంజా హుస్సేని, సిద్ధిక్ అబ్దుల్ మస్తాన్, జమీర్, తౌఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో కిడ్నీల ఘరానా మోసం

**రూ.50 లక్షలు తీసుకున్నారని బాధితుల ఫిర్యాదు**

**సోమవారం వెలుగుచూసిన వైనం**




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 16)**

నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్‌కి చెందిన చందు రఘువర్ధన్ అనే కేటుగాడు కిడ్నీలు ఏర్పాటు చేస్తానని రూ.50 లక్షలు తీసుకొని మోసం చేశారని కిడ్నీలు చెడిపోయి దాతలు కోసం ఎదురుచూస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. సోమవారం జిల్లా ఎస్పీ కృష్ణకాంతకు బాధితులు ఫిర్యాదు చేశారు. రోజులు గడుస్తున్నా కిడ్నీలు ఏర్పాటు చేయకపోవడంతో వారు ఎస్పీ ముందు వాపోయారు. దీనిపై ఎస్పీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీరా రామపురంలో రెవెన్యూ సదస్సు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 16)

మండలంలో సోమవారం వీరరామపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 9 అర్జీలు ప్రజల నుంచి అందాయి. ఆన్లైన్‌కు 6, వ్యవసాయ భూమికి 1, రోడ్ నిర్మాణంకి 1, ఐజీఆర్ఎస్‌లో కరెక్షన్‌కు 1 వెరసి 9 అర్జీలు వచ్చాయి. గ్రామ సభకు తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి బెంజిమెన్, కాశయ్య, గ్రామ సర్వే అధికారి పులి బ్రహ్మం, దేవాదాయ శాఖ, రాయల్ల శంకర్, వీరరామపురం సర్పంచ్ ఆలా శాంతి కుమారి, మండల తెలుగుదేశం అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గాయం రామిరెడ్డి, కూరకు బాల నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి, రాగి వైరు చోరీ కేసులో 8 మంది అరెస్టు

**మీడియా సమావేశంలో డిఎస్పీ లక్ష్మీ నారాయణ**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 16)**

గంజాయి, ట్రాన్స్‌ఫార్మర్ రాగి వైరు చోరీ కేసులో 8 మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్లు దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో చోరీ కేసుకు సంబంధించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి మీద ప్రత్యేక నిఘా ఉంచాలనే జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు తాము పొదిలి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు సిఐ కి అందిన సమాచారం మేరకు పొదిలి పట్టణంలోని పిచ్చిరెడ్డి తోటలో నివాసం ఉంటున్న బొజ్జ కామాక్షి ఇంటి వద్దకు వెళ్లి అక్కడ ఉన్న పొదిలికి చెందిన ఇట్ల దుర్గారావు, పోల రాఘవ, కబ్జా పవన్ కుమార్, గురువారం అర్జున్, పిక్ బడీషా, పోలా మార్తమ్మ, బొజ్జ కామాక్షి, దాపల్లి కమలమ్మను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1,80,000 నగదు, 1.20 కిలోల డోర్, 210 కిలోల రాగి వైరు, ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మధ్యవర్తుల సమక్షంలో వారిని సరైన పద్ధతిలో విచారించినట్లు తెలిపారు. వీరిలో గురునాథం శివ అనే ఇరువురు 1.20 కిలోల గంజాయిని తీసుకువచ్చి పైన తెలిపిన ముద్దాయిల ద్వారా అమ్మించి సొమ్ము చేసుకుందామనే ఆలోచనలో ఉండగా పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలు వారిని పట్టుకుని వారి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను విచారించగా పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, హనుమంతునిపాడు, సంతనూతలపాడు మండలాల్లోని గ్రామాల పొలాల్లో దొంగలించబడిన 210 కిలోల రాగి వైరు ఉన్నట్లు తెలిపారు. దీంతో దానిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన ముద్దాయిలైన గురునాథం శివ పరారీలో ఉన్నట్లు చెప్పారు. అతడిని త్వరలోనే పట్టుకుని రిమాండ్‌కు పంపిస్తామని తెలిపారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ చూపిన పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన, సిబ్బందిని డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కాగా గంజాయి రాకెట్‌ను చేధించడంలో విశేషంగా కృషి చేసిన దర్శి డిఎస్పీ లక్ష్మీ నారాయణతో పాటు పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించారు.

## రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన బీద మస్తాన్‌రావు యాదవ్






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 16)**

బీద మస్తాన్ రావు యాదవ్ ఈ ఏడాది ఆగస్టులో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీనితో తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు రాజ్యసభ ప్రారంభం కాగానే చైర్మన్ జగదీప్ ధన్కడ్.. బీద మస్తాన్ రావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు.బీద మస్త్రానావు యాదవ్ అనే నేను అంటూ ఆంగ్లంలో బిఎంఆర్ ప్రమాణం చేశారు. అనంతరం రాజ్యసభ సభ్యునిగా రిజిస్టర్ లో సంతకం చేసి చైర్మన్ స్థానంకు వెళ్లడంతో జగదీప్ ధన్కడ్ బిఎంఆర్ ను అభినందించారు. ఆరేళ్ల రాజ్యసభ పదవీకాలం రెండోసారి బిఎంఆర్ రాజ్యసభలోకి అడుగుపెట్టి ప్రమాణం చేశారు. 2028 వరకు బిఎంఆర్ రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతారు.

## ప్రజా విజ్ఞప్తులను పరిష్కరించే దిశలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 16)**

ప్రజా విజ్ఞప్తులను పరిష్కరించే దిశలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంనకు వివిధ శాఖల మండల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మండల స్థాయిలోనే పరిష్కారమయ్యే సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని, ఆయా అర్జీదారులు జిల్లా కేంద్రం వరకు రానవసరం లేకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 244 అర్జీల**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 244 అర్జీలు వచ్చాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 120, మున్సిపల్ శాఖకు సంబంధించి 16, సర్వేకు 16, పంచాయతీరాజ్‌శాఖకు 19, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 12 అర్జీలు అందాయి.

ఎల్ ఇ డి బల్బును వాడుదాం, విద్యుత్తును ఆదా చేద్దాం

ఈ నెల 14 నుండి 20 వరకు జాతీయ ఇంధన వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడాలని ,తద్వారా 60 శాతానికి పైగా విద్యుత్ ను ఆదా చేయవచ్చని తెలిపే ప్రచార వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కర్ , జడ్పీ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పిడి గంగా భవాని, డిటిసి చందర్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, జిల్లా సహకార అధికారి గురప్ప, సమగ్ర శిక్ష ఎపిఒ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కేసులను చేదించిన పోలీసులు

**పలువురు ముద్దాయిలు అరెస్ట్**

**కోర్టులో హాజరు**

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 16)**

యర్రగొండపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్రపుశాల గ్రామానికి చెందిన బడిపాటి ఏసోబు, కొంత మంది కూలి పనుల నిమిత్తం కొండేపి మరియు హైదరాబాదు, నాగర్ కర్నూల్ వైపు వెళ్తూ ఇంటికి తాళం వేసుకొని వెళ్ళినారు. కొన్నిరోజులు జరిగిన తరువాత ఇంటికి తాళం పగిలి ఉండంతో వాళ్ళ బందువుల తాళలు పగలగోట్టినట్లు చూసి బాదితులకు చెప్పగా ఏసోబు అను అతను వచ్చి చుసుకోనగా అతని ఇంటితో పాటు గ్రామంలో మొత్తం 12 ఇండ్లల్లో దొంగతనాలు జరిగినట్లు ఇచ్చిన రిపోర్ట్ మేరకు దొంగతనం కేసుగా నమోదు చేసి దర్యాప్తులో భాగంగా యర్రగొండపాలెం ఎస్ ఐ పి చౌడయ్యతో పాటు పోలీస్ సిబ్బంది గుర్రపుశాల గ్రామంలో విచారించినట్లు సీఐ సిహెచ్ ప్రభాకరరావు తెలిపారు.సోమవారం యర్రగొండపాలెంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొలుకుల గ్రామానికి చెందిన ముండ్ల రామయ్య అను అతనిని ముద్దాయిగా గుర్తించి అరెస్ట్ చేయడం జరిగినదన్నారు. అతని వద్ద నుండి పై కేసులో నుండి రూ.6,67,000 రూపాయలను స్వాధీనం చేసుకొని అతనిని రిమాండ్ నిమిత్తం మార్కాపురం కోర్ట్ కు హాజరు పరచినట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ ఏడాది అక్టోబర్ 11వ తేదీన యర్రగొండపాలెం కరెంటు ఏఈ టి అల్లూరయ్య పాలుట్ల మరియు పొన్నలబైలు గ్రామాలలో సోలార్ బ్యాటరీలు దొంగలించుకొని వెళ్ళినారని రిపోర్ట్ ఇవ్వగా దొంగతనం కేసుగా నమోదు చేసి దర్యాప్తులో భాగంగా యర్రగొండపాలెం ఎస్ఐ పి చౌడయ్య వారి సిబ్బంది పలు కోణాల్లో విచారించి కొప్పాక ప్రసన్న కుమార్, పిండి రామకృష్ణలు ముద్దాయిలుగా గుర్తించినట్లు తెలిపారు. వారిరువురిని అల్లూరి సీతారామరాజు జిల్లా పై కేసులో ఇద్దరినీ కూడా అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం మార్కాపురం కోర్ట్ వారి వద్దకు హాజరు పరచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ పి చౌడయ్య, ఏఎస్ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com